# SREE CHAITANYA COLLEGE OF ENGINEERING

**LMD COLONY KARIMNAGAR**

## CAREER DEVELOPMENT CENTRE

### GEMINI COMMUNICATION LTD (23-03-2015)

## ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు శ్రీచైతన్య విద్యార్థులు



**సీడీసీ ఇన్‌చార్జ్, లెక్చరర్లతో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు**

**తిమ్మాపూర్ :** మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ (సీడీసీ) ఆధ్వర్యంలో జెమిని కమ్యూనికేషన్స్ వారు నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎనిమిది మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. డ్రైవ్‌లో భాగంగా కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ శివానందం మాట్లాడుతూ ఇందులో ఎంపికైన విద్యార్థులకు కంపెనీలో ఆపరేషనల్ మెయింటెనెన్స్ ఇంజినీర్‌గా ఉద్యోగం నిర్వహించాలని, జూన్‌లో ఉద్యోగంలో చేరాలని సూచించారు. మూడు దశలలో నిర్వహించిన డ్రైవ్‌లో కళాశాలలోని ఈసీఈ, ఈఈఈ ఫైనలియర్ చదువుతున్న 200 మంది విద్యార్థులు పాల్గొన్నారని ప్రిన్సిపాళ్లు చలం, ప్రసాదరాజు తెలిపారు. వీరిని కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపాళ్లు, సీడీసీ ఇన్‌చార్జ్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు సుధాకర్, చంద్రసేనాచారి అభినందించారు.

**Sakshi: 25-03-2015**

## 'శ్రీ చైతన్య' ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 8మంది ఎంపిక

**తిమ్మాపూర్ :** శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో జెమిని కమ్యూనికేషన్ నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 8మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. జెమిని కమ్యూనికేషన్, హెచ్‌ఆర్ మేనేజర్ శివనందం మాట్లాడుతూ ఎంపికైన వారు ఆపరేషనల్ మేయింటెనెన్స్ ఇంజినీర్‌గా జూన్‌లో ఉద్యోగంలో చేరాలన్నారు. ఈ డ్రైవ్‌లో విద్యాసంస్థలో చివరి సంవత్సరం చదువుతున్న ఈసీఈ, ఈఈఈ విభాగాలకు చెందిన 200మంది విద్యార్థులు పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలం, ప్రసాద్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కెరీర్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ జీ వెంకటేశ్వర్లు, సీడీసీ కోఆర్డినేటర్స్ కే సుధాకర్, చంద్రసేన అభినందించారు. రమేశ్, భూమాచారి, సంతోష్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

**Namaste: 25-03-2015**